# కామ్రేడ్ విజయలక్ష్మి వెంకటేట్ రెడ్డి సేవలు మరవలేనివి

**విజయలక్ష్మి సంతాప సభలో ఎమ్మెల్సీ ప్రజాకవి గోరటి వెంకన్న**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సిపిఎం పార్టీ మాజీ నాయకులు కామ్రేడ్ దేశం వెంకట్ రెడ్డి సతీమణి కామ్రేడ్ విజయలక్ష్మి సంతాప సభ కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా కవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పాల్గొని ప్రసంగిస్తూ కామ్రేడ్ డి. వెంకట్ రెడ్డి దంపతులు సిపిఎం పార్టీ కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం చేసిన కృషి అనిర్వచనీయమని ఆయన వద్ద చదువుకోవడం వల్ల నాలాంటి వాళ్ళం ఆ రోజుల్లో దళిత సామాజిక వర్గానికి చెందిన దాదాపు 200 మందిని ప్రభుత్వ ఉద్యోగాలు పొంది సగరువంగా బ్రతుకుతున్నామంటే ఆయన పేద ప్రజల కోసం పేద విద్యార్థుల కోసం చేసిన కృషి అని అన్నారు. విద్యార్థుల కు సైన్సు, మూఢనమ్మకాలు, రాజకీయ విద్య వీటి పట్ల అవగాహన కల్పిస్తూ అనేక విద్య గోష్టులు నిర్వహించారని సిపిఎం పార్టీ గొప్ప సిద్ధాంతం అని నమ్మి వర్గ రహిత కులమత తారతమ్యాలు లేని సమాజం కోసం పనిచేయాలని భావించి దానికి సిపిఎం పార్టీ సరైన మార్గమని భావించి ఉన్నత వర్గంలో పుట్టినప్పటికీ ఆయన గెజిటెడ్ హెడ్మాస్టర్ ఉద్యోగానికి రాజీనామా చేసి కమ్యూనిస్టు పార్టీలో కొనసాగారని అనేక గ్రామాలలో భూసదస్సులు నిర్వహించారని సీలింగ్ భూములు గైరానుభూములు భూమిలేని పేదలకు పంపిణీ చేయించారని దానికి ఆయన సతీమణి విజయలక్ష్మి సహకారం చాలా గొప్పదని ఆమె కూడా ఉమ్మడి జిల్లా అఖిలభారత మహిళా సంఘంలో ఉపాధ్యాక్షురాలుగా పనిచేస్తూ పార్టీకి సేవ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ,వివిధ ప్రజా సంఘాల నాయకులు సిపిఎం పార్టీ నాయకులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. విద్యుత్ అమరవీరులకు శ్రద్ధాంజలి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తిలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో విద్యుత్ పోరాట అమరవీరులకు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి రాములు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన విద్యుత్తు మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ సంస్థను ప్రైవేటు కరించకూడదని ఆరు నెలలుగా సిపిఎం పార్టీ చొరవ తీసుకొని ఇతర వామపక్షాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించిందని ఆగస్టు 28- 2000 సంవత్సరంలో చలో సెక్రటేరియట్ పిలుపు ఇవ్వగా వేలాదిమంది తరలి వచ్చారని బషీర్బాగ్ లో జరిగిన ఈ పోరాటాన్ని అణచివేసేందుకు ఆనాటి చంద్రబాబునాయుడు ప్రభుత్వం కాల్పులు జరుపగా సిపిఎం పార్టీ కార్యకర్తలు రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి అమరులయ్యారని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే తర్వాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచడానికి భయపడ్డాయని ఈ సందర్భంగానే రైతులకు ఉచిత విద్యుత్తు అందించటం ఇప్పటికీ కూడా దీపం పథకం లాంటి పథకాలు ఆ పోరాట ఫలితమేనని అన్నారు. ఈ సందర్భంగా ఆనాడు అమరులైన విద్యుత్ పోరాట అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆంజనేయులు జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య పరశురాములు బాల్రెడ్డి అబ్దుల్లా ఖాన్ సిపిఎం సీనియర్ నాయకులు ఆర్. రామ్రెడ్డి, బాలస్వామి తూముకుంట భాస్కర్ రెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామార్జున్ సిపిఎం నాయకులు కిషోర్, జగన్, కృష్ణారెడ్డి, సిద్దయ్య, తాండ్ర శ్రీను.ఎల్. బక్కయ్య, సిపిఐ నాయకులు పరశురాములు పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు బాలయ్య, కృష్ణయ్య, రామకృష్ణారెడ్డి కృష్ణారెడ్డి ఖాదర్ పాషా పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న అర్కండ్ల వాగు బ్రిడ్జి రాకపోకలకు అంతరాయం



**అగ్నిధార న్యూస్ :శంకరపట్నం ఆగస్టు/28** వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు బ్రిడ్జిని వెంటనే హై లెవెల్ వంతెన ను నిర్మించాలని వేడుకుంటున్న గ్రామ ప్రజలు శంకరపట్నం మండలంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అర్కండ్ల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. కేశవపట్నం, కన్నాపూర్,చల్లూరు వీణవంక, మామిడాలపల్లి రాకపోకలు సాగిస్తుంటారు. ఈ దారిలో అర్కండ్ల వాగు ఉన్నది. భారీ వర్షాలకు వాగు పొంగిపొర్లడంతో మండలంలోని పలు పంట పొలాలు నీట్టమునిగాయి. రైతులు,ప్రయాణికులు, ఇబ్బందులకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దీంతో ఈ దారి గుండా రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం వాగు వరద ఉధృతని స్వయగా పరిశీలించారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా ఈ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు.


## యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యవర్గం ఎన్నిక




**అగ్నిధార పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఎన్నికను పూర్తి చేసినట్లు, ఎన్నికలలో 34 మంది సభ్యులకు గాను 31 మంది సభ్యులు ప్రత్యక్షంగా కార్యవర్గ ఎన్నికలో పాల్గొన్నారని ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ యాదవ్, సహాయ ఎన్నికల అధికారి పడాల సత్యనారాయణ తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిలారపు పర్వతాలు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు రాజకొమురయ్య, ఉప కార్యదర్శిగా పర్శ బక్కయ్య, కోశాధికారిగా మేకల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ్మడబోయిన ఓదెల యాదవ్ ను ట్రస్ట్ గౌరవాధ్యక్షుడిగా నియమించారు. ట్రస్టీలుగా గంట రాములు, సంధనవేని రాజేందర్, పెగడ రమేష్, ధారబోయిన నరసింహం, మేకల కొమురయ్య, సల్వాల సుమలత, తాత రాజు యాదవ్, మల్లెత్తుల నాగరాజు లను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గానికి గురువారం ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ అందజేశారు. నూతనంగా ఎన్నికైన ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం పెద్దలు గంట రాములు యాదవ్, తొట్ల తిరుపతి యాదవ్, యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి నీ పరామర్శించిన బిజెపి నాయకులు

**అగ్ని ధారా న్యూస్: శంకరపట్నం ఆగస్టు/28** మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ సోదరుడు ఇటీవల మృతి చెందగా బిజెపి నాయకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు రాజేశం ఇటీవల మృతి చెందగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కవ్వంపల్లిని పరామర్శించి మృతికి గల కారణానికి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించినట్లు వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనకొండ నాగేశ్వర్రెడ్డి, దండు కొమురయ్య, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ,బీజేపీ జిల్లా మోర్చా గుర్రాల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు శంకరపట్నం మండలాధ్యక్షుడు ఎనుగుల అనీల్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలో దుడ్డు జంగమ్మ వృద్ధాప్యంతో మరణించారు విషయం తెలుసుకున్న చౌదర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య, మాజీ ఎంపిటిసి పెంటమ్మ,మాడుగుల రామస్వామి,బీఆర్ఎస్ నాయకులతో కలిసి మృతునికినివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఉప్పలచారి టేబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుని కుటుంబానికి 3000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బారాస గ్రామ శాఖ దుడ్డు మల్లయ్య, కురుమ సంఘం ఉపాధ్యక్షులు భద్రాచలం మల్లయ్య, శ్రీశైలం, రామస్వామి, పెంటయ్య, శ్రీశైలం శ్రీరాములు, బాలయ్య, ఇస్తారి, పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో మట్టి గణనాథునికి విశేష పూజలు**

**మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ్మా రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో,వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించిన గణనాథునికి ఈరోజు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించ బడ్డాయని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి తెలిపారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ దైవిక శోభను దర్శించి గణపతిని ఆరాధించారని అన్నారు. దేవాలయంలో పూజా కార్యక్రమంలో భాగంగా హారతులు, పుష్పార్చనలు, నైవేద్యంతో శోభాయమానంగా గణనాథుని ఆరాధన జరిగిందని, పూజారులు వేంకటేశ్వర శర్మ మరియు శ్రీమన్నారాయణల వేద మంత్రోచ్చారణల నడుమ గణనాథునికి మహానైవేద్యం సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి వినాయక చవితికి మన సంప్రదాయాన్ని నిలుపుకుంటూ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించటం ఆనందదా యకమని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొలిపేందుకు వినాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పేర్కొన్నారు. ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కనుక మట్టి గణపతిని పూజించి భావితరాలకు మనందరం దిశానిర్దేశకులుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు బాచిరెడ్డి నరేందర్ రెడ్డి, భక్తులు సిలివేరు నారాయణ, బాచిరెడ్డి వెంకట్ రెడ్డి,కందికంటి శ్రీనివాస్ గౌడ్, బి.తిరుపతి రెడ్డి,కందికంటి కిరణ్ గోడ్,అశోక్ రెడ్డి,పవన్ కళ్యాణ్,శ్రీకాంత్ రెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తల కొండ పల్లి మండలంలోని చుక్కపూర్ గ్రామ పంచాయతికి చెందిన మెండే అంజమ్మ గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. విషయం గ్రామ బి ఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు లక్నమోని మలేష్ ద్వారా తెలుసు కొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉపల వెంకటేష్ కుటుంబానికి సాను భూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు మరియు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్ రెడ్డి, బాల మల్లయ్య, దేశం నరేష్ రెడ్డి, బైకని దశరథ్, బైకని మల్లయ్య, బైకని అంజయ్య, కడారి కిరణ్ తదితరులు నివాళులర్పిచ్చినారు

## ఉప్పల ట్రస్ట్ సహకారంతో రెండు ఇండ్లకు స్లాబ్ నిర్మాణం

**నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ కి చెందిన రెండు నిరుపేద వైశ్య కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో పూర్తిస్థాయి ఇండ్లను నిర్మించడంలో భాగంగా స్లాబు చెత్తూ రెండు ఇండ్లుకు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణస్తులు కల్వకుర్తి పట్టణానికి చెందిన శివ వసంత - స్వామి గుప్తా మరియు వేముల పార్వతమ్మ వారు ఉప్పల వెంకటేష్ అన్న కి రుణపడి ఉంటామని, వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

